ఘనంగా సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం చిన్న కొవ్వాడలో 98వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకటి నరసింహ మూర్తి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొవ్వాడ అను విద్యుత్ పార్క్ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ప్రజలకు పిలుపు నిచ్చారు. స్వతంత్ర ఉద్యమం నుండి ఇప్పటివరకు బడుగు, బలహీనవర్గాల కోసం, కార్మికులు, రైతుల కోసం అణచివేతకు వ్యతిరేకంగా పాలక వర్గాలకు వ్యతిరేకంగా అహక్కుల సాధనకు సిపిఐ పార్టీగా ముందుండి ఉద్యమాలు చేపడతా మని, కొవ్వాడ అను విద్యుత్ ప్రాజెక్టు కటాఫ్ తేదీ 2019 సంవత్సరంతో ముగిసిందని, గ్రామాల్లో ఉన్న ప్రజలకు పునరావాసం కల్పించి కొత్త ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పి ఇంతవరకు తుంగలో తొక్కారు. గ్రామాలలో నాలుగు సంవత్సరాలుగా అనేక కుటుంబాలు పెరిగి కొత్త ఇల్లు నిర్మించు కోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన హామీలను నిలబెట్టకపోవడం వలన ఒప్పందం రద్దయిందని, వెంటనే కొవ్వాడ అను విద్యుత్ పార్క్ ని రద్దుచేసి ఈ భూముల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపించాలని ఆయన కోరారు. ఈ కొవ్వాడ ప్రాంతంలో మత్స్యకారులకు జట్టీలు ఏర్పాటు చేసి, ఇంటికొక బోట్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో మత్స్యకార సంఘాల ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. వెంకటరమణ, ఎం., యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు సీహెచ్. దాసు, శివ, వేణు, త్రినాధ్, అప్పన్న, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: 2023 సంవత్సరపు ఏపీటీఎఫ్ డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, జీవోల పుస్తకాలను శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి, జిల్లాశాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, జిల్లా కార్యదర్శులు చావలి శ్రీనివాస్, దాసరి రామ్మోహన్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్ సదాశివుని శంకరరావు, సీనియర్ నాయకులు శ్రీకాకుళం జిల్లా శాఖ పూర్వ అధ్యక్షులు రౌతు గణపతిరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది సీపీఐ పార్టీ

విశాలాంధ్ర-టెక్కలి : కార్మిక, కర్షక, ఉద్యోగుల, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడేది సీపీఐ పార్టీ అని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)అని పలువురు వక్తలు అన్నారు. టెక్కలి మండలం తొలుసూరుపల్లి రోడ్డులో గల డి.హెచ్.పి.ఎస్. కార్యాలయం వద్ద శనివారం సీపీఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన వారోత్సవాల్లో భాగంగా సీపీఐ పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యడ్ల గోపి, జిల్లా సమితి సభ్యులు అనపాన షణ్ముఖ రావు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో బానిసల్లా బతుకుతున్న ప్రజలు సమస్యలపై పోరాడుటకు డిసెంబరు26, 1925లో సీపీఐ పార్టీ ఏర్పాటు అయ్యిందని అన్నారు. కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల,ప్రజల సమస్యలపై పోరాడి హక్కులను సాధించే క్రమంలో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు అక్రమ నిర్బంధాలు,అరెస్టులు,ప్రాణ త్యాగాలు చేసిన ఘనత సీపీఐ పార్టీకే దక్కిందని అన్నారు. దున్నేవాడికే భూమి అని పోరాడి భూమిపై సాగుదారులకు హక్కులు కల్పించిన పోరాట చరిత్ర సీపీఐదన్నారు. కూడు, గూడు, గుడ్డ కోసం, విద్య, వైద్యం, ఉపాధి కోసం ప్రజల పక్షాన పోరాడే పార్టీ సీపీఐ అన్నారు. వందేళ్ళుగా పోరాడి సాధించుకున్న హక్కులను,అరవై ఎనిమిదేళ్లుగా ప్రజలు రక్తమాంసాలు దారబోసి సృష్టించిన ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తులు,ప్రభుత్వ రంగ సంస్థలు బిజేపి పార్టీ ఎనిమిదేళ్ళ పాలనలో కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అమ్మి రిజర్వేషన్లు అమలుకాకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగ హక్కులు అమలు కోసం,దేశ సంపద కాపాడుటకు భవిష్యత్తులో సీపీఐ చేసే పోరాటాలకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు పాల పోలా రావు, బసవల అప్పారావు, పెద్దబాబు, ఎర్ర చిన్న ముఖుడు, ప్రభుదేవ్ బెహరా, రవి, చింతలగార భూ పోరాట సాధన కమిటీ నాయకులు టి.సత్యం, టి.రాజేష్, టి.జోగినాయుడు, ఎస్.రామ్మూర్తి, ఎస్.భాస్కరరావు, గూన వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై సమస్యలుంటే తెలియజేయండి

ఎంపీడీవో ఫణీంద్రకుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జగనన్న కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన శనివారం మండలంలోగల చీపుర్లపాడు, కన్నేవలస పంచాయతీలలో గల జగనన్న కాలనీలను పరిశీలించారు. అక్కడ లబ్ధిదారులు నిర్మాణాలు చేపడుతున్న ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రతి శనివారం మండలంలో నిర్మాణాలు జరుగుతున్న జగనన్నకాలనీలను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే లబ్ధిదారులు వేగంగా ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఎవ్వరి నుంచి ఏదైన సమస్య ఉన్న తమకు తెలియజేయాలన్నారు. జగనన్న కాలనీలకు అన్ని వసతులు కల్పించటం జరుగుతుందని ఇప్పటికే రోడ్డు, విద్యుత్, మంచినీటి కోసం ప్రతిపాధనలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రెడ్డి పాపినాయుడు, ఎలక్ట్రికల్ ఏ ఇ సురేష్, వి ఆర్ ఏఈ లతశ్రీ, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ కావ్య, ఎంపీటీసీ దొడ్డ అప్పన్న, సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్మానను కలిసిన వైఎస్ఆర్ సీపీ సోషల్ మీడియా టీం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : నూతనంగా ఎన్నికైన శ్రీకాకుళం మండలం వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా టీం శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా టీంలో కన్వీనర్ బొచ్చెన రాజేష్ కుమార్,కో-కన్వీనర్లుగా అల్లు అనిల్, మట్ట నాగేష్, రావాడ రాము, నక్క సోమేష్ ఉన్నారు. వీరు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రికి టీమ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండల నాయకులకు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులు నూతన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: నూతన ఆంగ్ల సంవత్సరంలో విద్యార్థులు నూతన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని డి.ఆర్.ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, నెయ్యిల గోవిందరావు అన్నారు. శనివారం స్థానిక డిఆర్ఎన్ కళాశాలలో విద్యార్థులు 2023 నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకను ప్రిన్సిపాల్, గోవిందరావు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రుల రెక్కల కష్టంతో చదువు అభ్యసించే విద్యార్థులు చదువులో ఉన్నత స్థానాన్ని సంపాదించుకొని, ఇటు కళాశాల అధ్యాపకులకు, అటు తల్లితండ్రులకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలాకి/నరసన్నపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేసే టాబ్స్‌తో మెరుగైన విద్య అందు తుందని ఈదులవలస మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పైడి ప్రవీణ అన్నారు. శనివారం ఆమె విద్యార్థులకు టాబ్స్ అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆంగ్ల భాష ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు బైజూస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి, ముద్దాడ ప్రభావతమ్మ, బాల భాస్కర్ నాయుడు, ఎంపిటిసి ప్రతినిధి, మెయ్యి రామారావు, మాజీ సర్పంచ్, ముద్దాడ జగన్నాధం, విద్యా కమిటీ ఛైర్మన్, బొళ్ల జగన్నాధం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అరసవల్లి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీ విద్యతో మరింత రాణించేలా ఓ బృహత్తరమైన కార్యాచరణ తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని 41 వ డివిజన్ వైసిపి నాయ కులు అంధవరపు ప్రసాద్, సంతోష్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక గుజరాతిపేటలోని ఎంఎస్ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వైసిపి నాయకులు అంధవరపు ప్రసాద్, సంతోష్ లు హాజరై విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆధునిక పద్ధతులను అనుసరించి బోధన చేపట్టడం ద్వారా మన విద్యార్థులు ఉన్నత ప్రమాణాలు సాధించేందుకు అవకాశం ఉందన్నారు. పిల్లలకు పాఠశాల స్థాయి నుంచే డిజిటల్ ఎడ్యుకేషన్ అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతి పిల్లలకు విద్యా దీవెనలో భాగంగా ట్యాబ్‌లు అందిస్తుందని వారు తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు అందించే ఈ ట్యాబ్స్‌లో బైజూస్ కంటెంట్‌ను అప్‌లోడ్ చేసి ఉందని, అందుకు అనుగుణంగా స్పెసిఫికేషన్స్, ఫీచర్లు అనేకం ఉన్నాయని ఆయన తెలిపారు. విద్యాభివృద్ధిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందు చూపుగా తీసుకుంటున్న నిర్ణయాలు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని వారు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరామణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు టి కామేశ్వరి, మళ్ళా శ్రీనివాస్ చక్రవర్తి, కళ్యాణ్ చక్రవర్తి పేరెంట్స్ కమిటీ ఛైర్మన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అరసవల్లి : ఆరోగ్యం-భాస్కరాదిత్యం పేరుతో 25 వేల కాపీల పుస్తకాలు, తరువాత స్వామీ వారి వేయి పేపర్ వెయిట్లు అందజేసిన కిరణ్ ఆటోమొబైల్స్ సంస్థ వారు తాజాగా స్వామీ వారి క్యాలండర్లను అందజేయడం అభినందనీయమని అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి ఎం.హరి సూర్య ప్రకాష్ కొనియాడారు. శనివారం దేవస్థాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోని ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ప్రదాతగా కొలిచే శ్రీ సూర్యనారాయణ స్వామీ సేవలను పెరుగుతున్న భక్తులు రద్దీకి అనుగుణంగా పెంచుతున్నామన్నారు. భక్తుల సౌకర్యాల కల్పనలో దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కిరణ్ ఆటో మొబైల్స్ అధినేత బి.వి.రవిశంకర్ ప్రచురించిన శ్రీ సూర్యనారాయణ స్వామివారి వార్షిక క్యాలెండర్‌ను కార్యనిర్వహణాధికారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీటీడీ ఛానల్ ప్రతినిధి శాసపు జోగినాయుడు, విశ్వహిందూ పరిషత్ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో వడ్డివాడ బాలికల జయకేతనం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం వొడ్డివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికల కబడ్డీ జట్టు జిల్లాస్థాయి బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థినీలు కబడ్డీ పోటీలు ప్రథమ స్థానం పొందినందుకుగాను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సర్పంచ్ గుట్ల మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

చైతన్య దీపికకు 'గ్లో' సహకారం : మాజీ మంత్రి గౌతు శివాజీ

విశాలాంధ్ర-సోంపేట: రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న గ్లో (గౌతు లచ్చన్న బలహీనవర్గాల సేవా సంస్థ) ఇకపై సోంపేట కేంద్రంగా సేవలందిస్తున్న శ్రీశయన చైతన్య దీపికకు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని ఆసంస్థ గౌరవ అధ్యక్షుడు, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ పేర్కొన్నారు. సోంపేటలో శనివారం చైతన్యదీపిక ఆధ్వర్యంలో నిర్వహించిన 2023 నూతన కేలండర్ ఆవిష్కరణ మహోత్సవానికి శివాజీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ప్రాంతంలో కొన్నేళ్లుగా విద్య, వైద్య రంగాల ద్వారా పేద ప్రజలకు సేవలందిస్తున్న చైతన్య దీపికను అభినందించారు. ముఖ్యంగా ఉన్నత చదువుల విషయంలో పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మంచి ప్రణాళికతో ఉన్నతమైన సేవల ద్వారా బీద వర్గాలకు మరింత దగ్గర కావాలని పిలుపు నిచ్చారు. దేవాడ మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శివాజీని దుశ్శాలువతో, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి దుద్ది వీర్రాజు, ముఖ్య సలహాదారు డాక్టర్ టి.వెంకటేశం, మాజీ ఎంపిపి మంగి గణపతి, బీన ఆనంద్, పొడుగు కామేష్, బల్ల జానకిరావు, బంజు లోకనాథం, గేదెల వాసుదేవ, దుద్ది శ్రీనివాసరావు, పొందూరు రాజు, బల్ల బాబూరావు, జాక కేశవరావు, తడక మాధవ రావు, దూగాన లోకనాథం, పాల్గొన్నారు

నేడు రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఏపీ సీఎం కప్పు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున పాల్గొనే బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎంపిక పోటీలు ఆదివారం ఎచ్చెర్ల సాయుధ పోలీస్ క్వార్టర్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతాయని జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ చీఫ్ కోచ్ ఎం మాధురి లత తెలిపారు. ఆసక్తిగల స్త్రీ, పురుష క్రీడాకారులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాల కోసం ఫోన్ నెంబరు 8008545058కు సంప్రదించాలన్నారు.

అంతరవర్సిటీ పోటీలకు క్రీడాకారులు ఎంపిక 3,4

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరపున అంతర్వర్సిటీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎంపిక జనవరి 3, 4 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఇంచార్జి స్పోర్ట్స్ డీన్ డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్ తెలిపారు. వర్సిటీలో ఖోఖో మహిళలు, పురుషుల విభాగంలో ఎంపిక ఈనెల 3న. హ్యాండ్ బాల్ విభాగంలో పురుషుల ఎంపిక ఈనెల 4వ తేదీన జరుగుతాయని చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు నిర్దేశించిన తేదీల్లో ఉదయం 11 గంటలకు అవసరమైన ధృవపత్రాలతో హాజరు కావాలన్నారు.

రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన టెక్కలి తైక్వాండో క్రీడాకారులు

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి క్రీడా వికాస్ కేంద్రం క్రీడాకారులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లొ సత్తా చాటిన టెక్కలి తైక్వాండో క్రీడాకారులను రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా పేరును ఖ్యాతిని పెంచారని అన్నారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ లో ఈ నెల 28,29 మరియు 30 తేదీల్లో 66వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (ఎస్జిఎఫ్ఐ) ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో 14 నుండి 17 సంవత్సరాల బాల-బాలికల విభాగంలో పాల్గొన్నారు. అండర్ 14 సం" బాలికలు విభాగం లో 35కేజీల విభాగంలో తాన్వి కృష్ణా సాయి బంగారు పతకం సాధించగా అండర్ 17 బాల- బాలికలు విభాగం లో పులిబంద. జాశ్విక(46కేజీలు),నంబాల సంజన(64కేజీలు) విభాగంలో బంగారు పతకాలు సాధించగా బాలురు విభాగంలో సీపాన అభిషేక్ (35కేజీలు) నౌవడ గణేష్(63 కేజీలు) విభాగంలో బంగారు పతకాలు సాధించి జనవరిలో జరగబోయే జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌కు అరహత సాధించారు. బాలికలలో రణగల హాసిని కాంశ్య పతకం సాధించాగా,అండర్ 19 సం" బాలికలు విభాగం లో బొడ్డ గేయామృత (55 కేజీలు) విభాగం లో కాంశ్య పతకం సాధించారు,ఈ విజయం పట్ల కోచ్ నర్సిపురం శేఖర్, డి ఎస్ డి ఓ మధురి లత, సెట్ శ్రీ (సీ ఇ ఓ) ప్రసాద్ రావు మండల క్రీడా అధికారి బడాన. నారాయణ రావు, పి ఈ టి ప్రకాష్ పట్నాయక్ ఈ విజయం పట్ల హర్షం వ్యక్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టీం కు కోచ్‌గా వ్యవహరించిన పాండవుల జగదీశ్వర్ రావుకు పలువురు అభినందనలు తెలియజేశారు.

ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని దూగానపుట్టుగ పంచాయతీలోని ముస్లిపుట్టుగ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న11మంది విద్యార్థులకు దూగానపుట్టుగ గ్రామ సర్పంచ్ దూగన భద్రాచలం చేతుల మీదుగా ట్యాబ్లు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భద్రాచలం మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాథమిక కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్, పి ఎం సి ఛైర్మన్ లక్ష్మీ, సభ్యులు, తల్లితండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక ఆవిష్కరించారు. ఈ మేరకు శనివారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఎస్పీ చేతులమీదుగా కొత్త క్యాలెండర్ను ఆవిష్కరింప జేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టిపి విటలేశ్వర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శివరామరాజు , రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.రాధాకృష్ణ, జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆర్.కృష్ణం నాయుడు, భుజంగరావు, నర్సింహులు, జగదాంబలు పాల్గొన్నారు.

నూతన సంత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : పాతపట్నం నియోజకవర్గఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గం లోని వైస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు, సీఎం జగన్ అభిమానులకు, పార్టీ శ్రేణులకు, నియోజకవర్గప్రజా దేవుళ్లకు, సచివాలయ అధికారులకు, గ్రామ వాలంటీర్లకు, సర్పంచ్‌లకు, జెడ్ పిటిసి లకు, వార్డు మెంబెర్‌లకు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులకు, వివిధ హెూదాల్లో ఉన్న ఎందరో మహానుభావులకు శనివారం నూతన సంత్సరశుభాకాంక్షలు అందజేశారు. ఈ కొత్త సంత్సరంలో మంచి జరగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నియోజకవర్గంలో ఉన్న అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

షార్ట్ పుట్‌లో ఐతమ్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర-టెక్కలి : జెఎన్టీయు విజయనగరం యూనివర్సిటీ స్థాయిలో జరిగిన 'షార్ట్‌పుట్' పోటీలో టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ ఏడాది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు చదువుతున్న గార శ్రీకాంత్ షాట్‌పుట్‌లో 11 మీటర్ల దూరం విసిరి బంగారు పతకం గెలుచుకున్నాడని ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోటీలు నూరం పాలెంలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలో జరిగాయని శ్రీకాంత్ బంగారు పతకంతో పాటు జనవరి 9 నుండి 12 వరకు చెన్నైలో జరుగబోవు జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత పొందాడని డైరెక్టర్ వివరించారు. అలాగే "కోకో" విభాగంలో సిఎస్ఈ మొదటి ఏడాదికి చెందిన నౌవడా డిల్లేశ, ఈఈఈకి చెందిన దూబ ప్రేమసాయిలు సౌత్ జోన్ బృందం తరుపున పాల్గొనుటకు ఎంపికయ్యారని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. వీరందరికీ డైరెక్టర్ నాగేశ్వర రావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్ .శ్రీనివాసరావు, డాక్టర్ పి.మురలీధర్, పిడిలు ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె. తేజేశ్వరిలు అభినందించారు.

పీఎంజికెఎవై పక్కాగా అమలుకావాలి

డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్

విశాలాంధ్ర -శ్రీకాకుళం: ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన (పిఎంజికెఎవై) పథకం జిల్లాలో పక్కాగా అమలుకావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ పౌర సరఫరాల సిబ్బందిని ఆదేశించారు. శనివారం స్థానిక బలగ 0181050 ఎఫ్.పి షాప్ పిఎంజికెఎవై పంపిణీ అమలు తీరును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్డుదారులతో ముచ్చటిస్తూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం క్రింద ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యాన్ని ఉచితంగా పంపిణీచేస్తున్న సంగతిని గుర్తుచేశారు. వాలంటీర్ల వద్ద నుండి పిఎంజికెఎవై కూపన్లు లబ్ధిదారులు పొంది ఉచిత బియ్యాన్ని పొందాలని సూచించారు. సంపూర్ణ ఆహారంతో ఆరోగ్యకరమైన కుటుంబాన్ని అందించాలనేది ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. లబ్ధిదారులకు పంపిణీ విధానాన్ని స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. లబ్ధిదారులకు ఉచితంగా ఆహారం అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందదాయకమన్నారు. డిపో డీలర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమకు చేయూత

- మినీ క్లస్టర్ల ఏర్పాటుకు స్పీకర్ చొరవ
- చేతి దారం నుండి తయారయ్యే వస్త్రాలకు భలే గిరాకీ
- చేనేత రంగాన్ని సంరక్షించేలా సీఎం జగన్ సర్కార్ చర్యలు
- చేనేత కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు పలు పథకాలు
- తమ్మినేని ఇందుమతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత వాణి సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: దేశ వారసత్వ సంపద, వైభవానికి చేనేత వస్త్ర పరిశ్రమ అగ్ర తాంబూలంగా నిలుస్తుందని ఇందుమతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తొగరాం గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం అన్నారు. శనివారం మండలం లోని అక్కులపేట గ్రామంలో పర్యటించారు. చేనేత కుటుంబాలతో మమేకమయ్యారు. వారితో కాసేపు ముచ్చటించారు. వృత్తిపరంగా ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో పరిశ్రమల నుండి ఉత్పత్తి అవుతున్న వస్త్రాల మార్కెటింగ్ ను తట్టుకుని నిలబడటం సామాన్య విషయం కాదన్నారు. చేనేత వస్త్రాలకు ఆదరణ ఎప్పటికీ శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా పొందూరు ఖాదీ ఎంతో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.ఇది ఆమదాలవలస నియోజకవర్గంలో ఉండటం గర్వించదగ్గ విషయం అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ మొదలుకొని అగ్రరాజ్యం అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ తో పాటు ఎంతో మంది విదేశీ ప్రముఖులు,రాజకీయ నాయకులు,ప్రముఖ నేతలను,యువతను సైతం చేనేత ఖాదీ వస్త్రాలు ఎంతగానో ఆకట్టు కున్నాయన్నారు. భారతీయ వస్త్ర విభజిలో చేనేత వస్త్ర పరిశ్రమకు అగ్రస్థానం ఉందన్నారు.. వేళ్ల తరబడి కుటీర పరిశ్రమగా మొదలై అందుబాటులో ఉన్న పరికరాలను వినియోగించు కుంటూ ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందన్నారు. కులవృత్తులకే కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన ఘనత చేనేత రంగం సొంతం అన్నారు. తెలుగు సంప్రదాయానికి నిలువుటద్దంలా నిలుస్తూ తన అస్తిత్వాన్ని నిలుపుకున్న ఘనత చేనేత రంగానికి దక్కిందన్నారు.దేశంలోని పలు మిల్లుల వస్త్రాల నుంచి పోటీని తట్టుకుంటూ తన మనుగడను సాగించటం గొప్ప విషయం అన్నారు.ఇక్కడ నేత కార్మికులు మగ్గంపై వస్త్రాల తయారీని, కుటీర పరిశ్రమ గా భావించటం గొప్ప విషయం అన్నారు..ఇంటిల్లి పాదీ వస్త్రాల తయారీ ప్రక్రియలను చేపడుతూ జీవనం సాగిస్తూ, గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. చేనేత వస్త్ర అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అందేలా చొరవ చూపాలని, పలువురు చేనేత కార్మికులు తమ్మినేని వాణి సీతారాం కు విన్నవించారు. ఒకప్పుడు ఇదే వృత్తిని జీవనాధారంగా స్వీకరించిన ఎందరో కార్మికులు ప్రస్తుతం సరైన జీవనోపాధి లేక గిట్టుబాటు కాకపోవడంతో ఈ వృత్తిని వదిలి వేరే వృత్తుల్లోకి వెళ్ళిపోతున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మగ్గం కలిగిన నేత కార్మికులకు నేతన్న నేస్తం కింద రూ.24 వేలు ఇస్తూ ఆదుకుంటున్నదని గుర్తు చేశారు.కేవలం నేత కార్మికులకే ఇస్తున్న ఈ పథకాన్నివడుకు కార్మికులకు సైతం అందించాలంటూ పలువురు కార్మికులు కోరారు..కార్మికులకు ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం అందించడం ద్వారా మరెందరో మరలా ఈ వృత్తిపై ఆకర్షితులయ్యే అవకాశం ఉందని, తద్వారా సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు కార్మికులు ఆమెకు విన్నవించారు.చేనేత కార్మికులకు న్యాయం జరిగేందుకు స్పీకర్ తమ్మినేని సీతారాం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచేలా, నియోజకవర్గంలో మినీ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. మినీ క్లస్టర్ ప్రాజెక్టు వలన చేనేత కార్మికులకు చేనేత(వీవింగ్), డయింగ్ /డిజైనింగ్, ఐటి/మేనేజీరియల్ రంగాల్లో పూర్తి స్థాయిలో శిక్షణ లభించనుందన్నారు. శిక్షణా కాలంలో రోజుకు 300 రూపాయలు స్టైపెండ్ కూడా అందించ నున్నారని తెలిపారు. "సమర్థ" పథకం క్రింద నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం జరుగ నుందన్నారు. దీనివలన మగ్గాలు, ఆధునిక పరికరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానున్నా యన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్త్రాల వివరాలు, తదితర సమాచారం తెలుసుకునే వీలు ఉంటుందన్నారు. ఆధునిక డిజైన్లను ఆవిష్కరించేందుకు డిజైన్ డెవలప్మెంట్ అధికారిని నియామకం జరుగుతుందన్నారు.వీటన్నిటితో వేతనాలు పెరుగుదల వచ్చి ఆర్థికంగా,సామాజికంగా చేనేత కారులకు ఉపయోగ పడనుందని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ లలో పాల్గొనే అవకాశాలు పెరుగుతూనే సమగ్రమైన అభివృద్ధికి సహకారం అందే అవకాశాలు ఏర్పడతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ డైరెక్టర్ నూక సన్యాసిరావు స్థానిక నాయకులు గురుగుబెల్లి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులు నిరసన

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నగర పరిధి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఉదయం విశ్వహిందూపరిషత్ బజరంగ్ దళ్ శబరిమల అయ్యప్ప సేవా సమాజం అయ్యప్ప భక్త బృందం నిరసన కార్యక్రమం చేపట్టి వన్ టౌన్ ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా విశ్వహిందూపరిషత్ కార్యదర్శి శబరిమల అయ్యప్ప సేవా సమాజం జిల్లా కన్వీనర్ శ్రీరంగం మధుసూదనరావు గురుస్వామి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం రావులపల్లి గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు అని చెప్పుకుంటున్న బైరి నరేష్ అనే వ్యక్తి హిందూ సమాజంపై, అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. దీనిపై చర్యలు చేపట్టాలని వారు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు రౌతు సింహాచలం, కొండ గురుస్వామి, మైలపిల్లి రాంబాబు, పప్పల వెంకటరమణ, రెడ్డి గోవింద, కొర్ను రమణమూర్తి మెయ్యి అసిరినాయుడు పంచిరెడ్డి రామకృష్ణ, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ధర్మారావు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చింతాడ ధర్మారావు మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శనివారం ధర్మారావు అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన అంతిమ యాత్రలో దువ్వాడ పాల్గొని నివాళుర్పించారు. ధర్మారావు కుటుంబానికి పార్టీ అన్నివేళల అండగా ఉంటుందన్నారు. అలాగే కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెల్లి కేశవరావు ధర్మారావు అంతిక్రియలో పాల్గొని నివాళులర్పించారు. అలాగే స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బాదాన మురళి, వైకాపా నాయకులు గద్దవలస నాగభూషణరావు, నూక సత్యరాజు, వైఎస్ ఎంపీపీ దుక్క రామక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వర రావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందర రాజు, పేడాడ వెంకటరావు ధర్మారావు మృతి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని కోరారు.

సాంకేతిక మార్పు అందిపుచ్చుకోవాలి

ఎన్.వై.కే కో-ఆర్డినేటర్, ఉజ్వల్ వెంకట్

విశాలాంధ్ర-నరసన్నపేట: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవాలని నెహ్రూ యువ కేంద్రం కో-ఆర్డినేటర్, ఉజ్వల్ వెంకట్ అన్నారు. శనివారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే అట్టహాసంగా విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉజ్వల్ వెంకట్ మాట్లాడుతూ మార్పు అనేది మన ఆలోచనల్లో వుందని, మన దృష్టిని మార్చుకొని చూస్తే, ప్రపంచంలో మనం చూడాలనుకున్న మార్పును చూడవచ్చని

తెలిపారు. ప్రతీ విషయాన్ని కొత్తగా ఆలోచించి, చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, వై.సింహాచలం, కళాశాల డైరెక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్, రమణమూర్తి, అధ్యాపకులు, ఈఎం.నాయుడు, మెండ మోహన్‌దాస్, ముకళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుల, మతాల బేధం వద్దు... ఐక్యమత్యమే మహాబలం

విశాలాంధ్ర-హిరమండలం: ప్రజలంతా ఐక్యమత్యం తో మెలగి ఉండాలని తహసీల్దార్ బెహర మురలీ మోహన్ అన్నారు. శనివారం హిరమండలం 2 సచివాలయం లో అన్ని కులాలు, మతలా ప్రజానీకం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురలి మాట్లాడుతు సమాజం లో ఉన్న వారంతా కుల మత బేధాలు లేకుండా పార్టీలు, శుభాకార్యాలు నిర్వహించు కోవాలని, అంటరానితనం నిర్ములించు కోవాలని, ప్రజలంతా సమానమని ఇరుగు పొరుగు వారికి సాయపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండలఅధ్యక్షులు పీసాల రామకృష్ణ, సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్య, సచివాలయసిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు

వీపీసీ కేంద్రాన్ని తహసిల్దార్ తనిఖీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం ఇజ్జువరం పంచాయితీలో ఉన్న పి పి సి కేంద్రాన్ని, తాసిల్దార్ కే. చలమయ్య శనివారం తనిఖీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిపిసి కేంద్రం నిర్వహణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరుపేదలను ఉన్నతులుగా చేయాలన్నదే సీఎం జగన్ ఆశయం

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: నిరుపేదల విద్యార్థులను ఉన్నతులుగా రేపటిభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శనివారం మండలంలోగల కురుదు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సర్పంచ్ కోతి చిన్నారావు ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థినివిద్యార్థులకు వారు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద పిల్లలందరూ ఇంగ్లిష్ మీడియంలో చదువుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఆశయమన్నారు. దానికి అనుగుణంగా విద్యారంగంలో వినూత్న మార్పులు తెస్తున్నార న్నారు. దేశ చరిత్రలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఘనత ఆయన దేనన్నారు. విద్యార్థులు కూడా బాగా చదువుకుని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పంకు లక్ష్మి, రాష్ట్ర కళింగ

కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందర రాజు, మండల విద్యాశాఖాధికారి సీహెచ్. గోవిందరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బెలమర మహేష్, పిట్ట భారతీశ్రీనివాస్, సింగుపురం వినోద్, గ్రామ వలంటీర్లు స్కూల్ కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కోటబొమ్మాళి మండల కేంద్రంలోగల బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచ్ కాళ్ళ సంజీవరావు ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్. యోగేశ్వరరావు, వైసీపీ నాయకులు ఇర్రి చిరంజీవి, పండా గోవింద్, డబ్బీరు ప్రదీప్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల్లో ప్రమాణాలు పెంచాలి : విసి ప్రొఫెసర్ వెంకటరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభ్యమయ్యే విధంగా డిగ్రీ కోర్సుల ప్రమాణాలను మెరుగు పరచాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం ఆయన డిగ్రీ కోర్సుల బోర్డ్ ఆఫ్ స్టడీస్ బిఓఎస్ చైర్మన్లు సభ్యుల ఉద్దేశించి మాట్లాడారు. డిగ్రీ స్థాయిలో అకాడమిక్ వ్యవహారాలు సజావుగా సాగేందుకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఉన్నత విద్యా మండలి నిర్దేశించిన అకాడమిక్ క్యాలెండర్‌కు అనుగుణంగా పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ జరిగిపో వాలన్నారు. జిల్లాలో ఉన్నత విద్యారంగా అభివృద్ధికి వర్సిటీ ఎంతో గానో కృషి చేస్తోందని అందుకు డిగ్రీ స్థాయిలో బిఓఎస్‌లు కూడా తమ సహకారం అందివ్వాలి అన్నారు. జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా వర్సిటీలో అనేక అభివృద్ధి పనులకు మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులకు డీజీ లాకర్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. వర్సిటీలో వివిధ రకాలైన ఫీజులను ఆన్లైన్ ద్వారా చెల్లించేందుకు అవకాశం కల్పించామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్‌ఏ రాజేంద్రప్రసాద్, అకాడమిక్ అఫైర్స్ డీన్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి అడ్డయ్య, పరీక్షల విభాగం డీన్ డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్, కాన్ఫిడెన్షియల్ విభాగం డాక్టర్ ఎం అనురాధ, వర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ కే స్వప్నవాహిని, డాక్టర్ బి రాజేష్, డాక్టర్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు యూజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాల్లో చైర్మన్లు సభ్యులు పాల్గొని సిలబస్ రూపకల్పన వివిధ అకాడమిక్ అంశాలపై చర్చించారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ 2023 రాష్ట్ర జిల్లా ప్రజలకు భోగభాగ్యాలు, శుభాలు, సంతోషాలు, ఆనందాలు నింపే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సిరి సంపదలతో నిండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సమర్థుడైన మంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో దూసుకువెళ్లాలని ఆయన అభిలషించారు. నవరత్నాలను పక్కాగా అమలుచేయడం ద్వారా నూతన సంవత్సరం రాక మునుపే ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో వెలుగులు వచ్చాయని చెప్పారు. సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కరోనా నాల్గవ దశ ప్రారంభం కానున్న తరుణంలో ప్రజలంతా అప్రమత్తం ఉంటూ, కరోనా మహమ్మారిని శాశ్వతంగా తరిమికొట్టే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

అర్హులు ఎవ్వరికీ పెన్షన్ ఆగదు : ఏ.పి.ఎం. కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు నెలవారి అందిస్తున్న పెన్షన్స్ అర్హులు ఎవ్వరికీ ఆగవని డి.ఆర్.డి.ఏ. /వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి సంక్షేమ పథకాలపై సమీక్షలో అనర్హులు ఎవ్వరూ ఉండకూడదన్న ఉద్దేశంతో, వెరిఫికేషన్ చేస్తున్నారే తప్ప అర్హులు ఎవరినీ తప్పించే ఉద్దేశం లేదని వివరించారు . శనివారం దూసి గ్రామ సంఘంలో మహిళలు అడిగిన సందేహాలకు సమాధానం ఇస్తూ ,వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా వృద్ధాప్య ,వితంతు మొదలగు సామాజిక భద్రత పెన్షన్లు మొత్తాన్ని 2023 జనవరి నుంచి 2750 పెంచుతూ , గ్రామ గ్రామాన జనవరి 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పెన్షన్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైయస్సార్ ఆసరా మూడవ విడత మొత్తాలను కూడా జనవరిలోనే పంపిణీ చేయడానికి అర్హత గల సంఘాలను, బ్యాంకు ఖాతాలను వెరిఫై చేయించి సిద్ధపరిచినట్లు తెలిపారు. సభ్యులు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వాడుకున్న శ్రీనిధి రుణాలను సక్రమముగా వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు వి.వో.ఏలు సువర్ణ ,సునీత క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు ,రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- ఉద్యోగ విరమణ పొందిన హోమ్ గార్డుకు సత్కారం
- జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు సేవలను కొనియాడి, ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక కోరారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘంగా పనిచేసి శనివారం రిటైరైన బాడన వేణుగోపాల్ రావు ను శనివారం జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి ఎస్పీ దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపకను, ప్రశంస పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో తక్షణ ఆర్థిక సహాయం గా కొంత నగదు మొత్తని ఎస్పీ హెూమ్ గార్డు నకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేశారని, సుదీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. భవిష్యత్లో ఎటువంటి సాయం అవసరమైనా పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేకా శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టిపి విఠలేశ్వరరావు,ఆర్ఐ బి ప్రదీపు ,ఆయా హెూమ్ గార్డు కుటంబ సభ్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి జెడ్పీటీసీ బృందం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : నేషనల్ స్కేటింగ్ పోటీలో ఎంపికైన మణీత్వ రెడ్డి అనే అమ్మాయి నిరుపేద కుటుంబంలో జన్మించి, సరియైన సౌకర్యాలు లేనందున జడ్పీటీసీ పాల వసంత రెడ్డితోపాటు, మరో నలుగురు దాతలు 50000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం చేశారు. అలాగే, పోలాకి మండలం గంటపేట గ్రామంలో రెడ్డి సంక్షేమం ఆధ్వర్యంలో 500 మంది నిరుపేదలకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా సంతబొమ్మాళి జడ్పీటీసీ పాల వసంత రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఏటా ఈకార్యక్రమం నిర్వహిస్తున్న ఏదూరు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు

ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి, పేదవారికి తోడుగా నిలవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ బల్లాడ హేమమ్మలిని, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వర రావు, ఎచ్చెర్ల జడ్పీటీసీ బల్లాడ జనార్ధన్ రెడ్డి, స్థానిక ఎంపీపీ బైరాగి నాయుడు, ఎంపీటీసీ, సర్పంచులు, జిల్లా రెడ్డి సంఘ సేవకులు పాల్గొన్నారు.

వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలిగా తిరుమల మానస

విశాలాంధ్ర-రణస్థలం : మండల వల్లభరావుపేట గ్రామ పంచాయతీ కి చెందిన గురాన తిరుమల మానస ను ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ నియమించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కు సేవలు అందించేందుకు కృషి చేస్తామని గురాన తిరుమల మానస అన్నారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ తమను గుర్తించనందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

ఇది అసమర్థత ప్రభుత్వం...

ఇదేమి ఖర్మలో టీడీపీ కార్యదర్శి కలమట...

విశాలాంధ్ర-కొత్తూరు : రాష్ట్రంలో పరిపాలిస్తుంది ఒక అసమర్థ, ప్రజావ్యతిరేక ప్రభుత్వం అని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కలమట సాగర్ అన్నారు, శనివారం మండలం ఉప్పారపేట ,జోగిపాడు గ్రామాల్లో టీడీపి చేపట్టిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో సాగర్ మాట్లాడుతూ అధిక ధరలు, శాంతి భద్రతలు లోపించడం ,నిరుద్యోగం, ఉన్న పరిశ్రమలు తరలువెళ్లడం, కొత్త పరిశ్రమలు రాకపోవడం, వైసీపీ పాలన లో.ప్రజలు కు ...వచ్చిన కష్టాలు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాగర్ అన్నారు ప్రజాల్ని చైతన్య వంతుల్ని చెయ్యడమే ఇదే మీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ లక్ష్యం అని అన్నారు,. గ్రామంలో ఈ కార్యక్రమం పోస్టర్ లను ఈ సందర్భంగా ఆవిష్క రించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి పాత్రుకొండ మోహన్ రావు ,నెల్లి అచ్యుత రావు, యూ నిట్ ఇంచార్జి లు గెద్ద వలస కమలాకర్, చింతాడా కోటీశ్వర రావు, గెదల సోమేశ్వరరావు ,కొప్పుల రామకృష్ణ, సీతారాం మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభంలోనే కిడ్నీ పరీక్షలు చేసుకోవాలి

విశాలాంధ్ర-కంచిలి : ఈ ప్రాంత వాసులు ప్రారంభ లోనే కిడ్నీ పరీక్షలు చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జడ్జి జునైడ్ అహ్మద్ మౌలానా సూచించారు. తలపంచర గ్రామంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు శ్రీకాకుళం సీనియర్ సివిల్ జడ్జ్ సన్యాసినాయుడు, పలాస జూనియర్ సివిల్ జడ్జ్ పి రవిశంకర్, సోంపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఏ రాము, స్థానిక వైద్యులు, సర్పంచ్ జగబంధు దోలాయి, న్యాయవాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి ప్రభావం నేపథ్యంలో అనారోగ్యానికి గురైన వారు

ప్రాథమిక దశలోనే కిడ్నీ సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏమైనా సహాయం కావాలంటే తమ దృష్టికి తీసుకురావాలన్నరు. అలాగే చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శివరామిరెడ్డి, తహసిల్దార్ హైమావతి, కోర్టు సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కన్వీనర్ల్, వలంటీర్‌లు సమన్వయంతో పనిచెయ్యాలి

సచివాలయ కన్వీనర్‌ల నియమాకాల తొలి సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-కొత్తూరు : సీఎం జగన్మోహన్ రెడ్డి మెదిలో మేదిలి కార్యరూపం దాల్చిన ఒక మంచి వ్యవస్థ పార్టీ గ్రామ సచివాలయ కన్వీనర్‌ల నియమాకాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం కొత్తూరు లో నూతనంగా ఏర్పాటైన గ్రామ సచివాలయ కన్వీనర్‌ల తొలి సమావేశంలో ఆమె మాట్లాడారు, ప్రభుత్వం అమలుకు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలు కు మరింతగా చేరువా చేయడానికి కన్వీనర్ లు, వాలంటీర్‌లు సమన్వయంతో పనిచేసి సీఎం జగన్మోహన్ రెడ్డి అనించిన లక్ష్యం నేర వేర్చాలని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వదాల కృష్ణవేణి, ఎఎంసి చైర్మన్ గోగుల మాధవి, జెడ్పిటిసి కామక ప్రభావతి..పిఎసిఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ ,పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలమ్మ, వైసీపీ ముఖ్య నేతలు గోగుల వర ప్రసాద్ నాయుడు, మొజ్జడా చక్రపాణి, మతం పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శ్రద్ధతోనే కిడ్నీ వ్యాధి దూరం

- డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర-కవిటి: వ్యక్తిగత శ్రద్ధతోనే కిడ్నీ వ్యాధి ప్రబలకుండ దూరం చేయవచ్చని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్,జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు.ఈ మేరకు శనివారం మండలంలోని బొరివంక లో వైద్య, న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా మాట్లాడుతూ ధూమపానం, జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉండటం,ఆహార పదార్థాలలో ఉప్పును తక్కువగా తీసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. నీటిని ఎక్కువగా త్రాగి,శారీరక శ్రమ తో కిడ్నీ వ్యాధికి దూరంగా ఉండొచ్చని అన్నారు.ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధి పట్ల చాలా రకాలుగా పరిశోధనలు చేయడం వల్ల ప్రజల్లో ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధి ఉందని అపోహ ఏర్పడిందని అన్నారు. ప్రాథమిక దశలోనే కిడ్నీ వ్యాధిని గుర్తించి సరైన సమయంలో పరీక్షలు నిర్వహించి మందులు తీసుకున్నట్లయితే కిడ్నీ వ్యాధికి దూరంగా ఉండొచ్చని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్న వైద్య సౌకర్యాలు వినియోగించు కోవాలని సూచించారు.ఉద్దాన ప్రాంతంలో ఉండే అన్ని పీహెచ్సీలలో ఎనలైజర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసు

పత్రిల కిడ్నీ టెస్టులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. టెస్టుల అనంతరం సిహెచ్సీలలో వైద్యులను సంప్రదిస్తే వ్యాధికి తగిన మందులు రాసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే మందులను అందజేస్తారని తెలియజేశారు. నెలకి ఒకసారి నెఫ్రాలజిస్టులు అందుబాటులో ఉంటారని అన్నారు.ఈ సమాచారాన్ని ఏఎన్ఎం,ఆశ వర్కర్లు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సదుపాయాలను ప్రజలు వినియోగించు కోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చే మందులు తో వ్యాధి తగ్గుముఖం పట్టదు అనే భ్రమ నుంచి బయటికి రావాలని సూచించారు. దురదృష్టవశాత్తు మందుల వాడిన డయాలసిస్ స్టేజికి వచ్చిన వ్యాధిగ్రస్తులు డయాలసిస్ పట్ల భయాన్ని వీడాలని అన్నారు. త్వరలో అన్ని పీహెచ్సీలకు డయాలసిస్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. అనంతరం డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ శనివారం నిర్వహించిన వైద్య

శిబిరానికి విశేష స్పందన రావడం నిజంగా గర్వంగా ఉందని అన్నారు. కిడ్నీ వ్యాధి పట్ల ఈ ప్రాంత ప్రజల భయాన్ని వీడారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. కిడ్నీ వ్యాధి అనేది అన్ని ప్రాంతాల వారికి వస్తుందని కిడ్నీ వ్యాధిగ్రస్తులు ముందుగా భయాన్ని వీడి పరీక్షలు నిర్వహించు కోవాలని అన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సన్యాసినాయుడు,జూనియర్ సివిల్ జడ్జి చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఇచ్చాపురం పి రవిశంకర్, నెఫ్రాలజిస్ట్ శ్రీకాకుళం డాక్టర్ విద్యాసాగర్,బొరివంక ఆసుపత్రి వైద్యురాలు మాదిన హరిత, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ రామచంద్రరావు, స్థానిక సర్పంచ్ శ్రీ రామ్ ప్రసాద్, వైద్యులు భాను ప్రకాష్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో సాంకేతిక విద్య అభివృద్ధి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : విద్యార్థులకు ట్యాబులతో సాంకేతిక విద్య అభివృద్ధి చెందుతుందని మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు,మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు అన్నారు. శనివారం ఎం మరువాడ ఎంపీ యూపీ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు సరఫరా చేసిన ట్యాబులను అందజేశారు. ఈకార్యక్రమంలో వైకాపా పార్టీ ఇంచార్జ్, గంట ఈశ్వరరావు, సూరాడ జోగారావు, విద్యా కమిటీ వైస్ ఛైర్మన్ బొంగుపల్లి సునీత, హెచ్ ఎం కుమార్, దుంపల పాపారావు, విద్యా కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉన్నారు.

ఐతమ్ క్యాంపస్ డ్రైవ్ 24 మంది ఎంపిక

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో హైదరాబాదుకు చెందిన 'మోల్ట్ టెక్ టెక్నాలజీస్ లిమిటెడ్' కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 2023 విద్యా సంవత్సరంలో బిటెక్ కోర్సు పూర్తిచేయనున్న 24 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వార్షిక వేతనంగా రూ. 2.4లక్షలు చెల్లించుటకు మోల్టెక్ అంగీకరించిం దని డైరెక్టర్ పేర్కొన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుంటూ, ఉన్నత పదవుల్లో స్థిరపడాలని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు ఉద్యోగాలు సాధించిన 24 మందికి సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ ఫినిష్సింగ్ స్కూల్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎం.ఎన్.వి.ఎస్.ఎస్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులకు అభినందించారు.

ఆమదాలవలసలో ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు

గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి ధర్మాన



విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో జరగనున్న "జగనన్న సంక్రాంతి సంబరాలు" లో భాగంగా ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీలు అలానే శ్రీకాకుళం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు తేది 11,12, 13 జనవరి 2023 లో నిర్వహించేందుకు సన్నాహకాల్లో భాగంగా శనివారం ఇందుకు సంబంధించిన గోడ పత్రికను రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించటం జరిగింది. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ క్రీడా కార్యక్రమాలు మన జిల్లా గ్రామీణ ప్రాంత యువతలో గల క్రీడా నైపుణ్యంను క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఈ పోటీల్లో ప్రతీ విభాగానికి మొదటి బహుమతికి గాను 50,000/- రెండవ బహుమతికి గాను రూ.30వేలు 3వ మరియు 4 వ బహుమతులుగా రూ.20వేలు క్యాష్ అవార్డ్ అందచేయ బడునని తెలిపారు. అలాగే విజేతలకు ట్రోఫీలు అందజేయబడునని జిల్లాలో గల క్రీడాకారులందరూ ఇందులో పాల్గొనాలని నిర్వాహకులు చింతాడ రవికుమార్ పిలుపు నిచ్చారు. సుశిక్షుతులైన అంపైర్ల ఆధ్వర్యంలో నిష్పాక్షికంగా పోటీలు నిర్వహించబడతాయని, వీటితో పాటు మహిళలకు ముగ్గులు పోటీలు, విద్యార్థులకు జగనన్న నవరత్నాల పథకాలకు సంబంధించి విశ్లేషణాత్మక పోస్ట ర్స్ పోటీలు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకులు చింతాడ రవికుమార్, చిగురుపల్లి రవికుమార్, బత్తుల లక్ష్మణరావు, కెప్టెన్ పైడి రామారావు, అన్నెపు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌ల నియమాకాలు ఏకపక్షం

విశాలాంధ్ర-కొత్తూరు: వైసీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి జరిపిన సచివాలయ వైసీపీ కన్వీనర్‌ల నియమాకాలు ఏకపక్షంగా జరుగుతున్నాయని, కొత్తూరు ఎంపీపీ సవర సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్‌రావు మరి కొందరు ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. శుక్రవారం ఇక్కడ వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. మేమందరం వైసీపీ టికెట్‌పై ఎన్నికైన ప్రజా ప్రతినిధులం ,పార్టీ పటిష్టతకు ఆవిర్భావం నుండి కష్టించి పని చేస్తున్నామని వారన్నారు. ఇప్పుడు పార్టీని గ్రామస్థాయిలో మరింతగా బల పడడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించడానికి అధినేత జగన్మోహన్ రెడ్డి సచివాలయ స్థాయిలో కన్వీనర్‌లను నియమించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేసేవారిని పక్కన పెట్టి, టీడీపీ సానుభూతి పరులకు సచివాలయ కన్వీనర్‌లుగా ఎమ్మెల్యే శాంతి అవకాశం కల్పించారని ఎంపీపీ, వైస్ ఎంపీపీ సావిత్రి, తులసివరప్రసాద్ తదితరులు విమర్శలు చేశారు. ఈ నియమకాలుపై పార్టీ అధిష్ఠానంకు ఫిర్యాదు చెయ్యనున్నట్లు వారు తెలిపారు. ఈమీడియా సమావేశంలో నివగాం, కల్లమ్మ నెరడి, ఇరపాడు, మెట్టూరు బిట్ ఎంపీటీసీలు బిల్లింగి కృష్ణవేణి, వడ్డీ గౌరీ కుమార్, కమలమ్మ, చింతాడ శ్రావణి, పొద్దిని సింహాచలం, ఆగతముడి సుశీల వైసీపీ నాయకులు ఏ.రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.